నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16

## పీజేఆర్ ఆశయం.. బీఆర్ఎస్‌తోనే సాధ్యం

గులాబీ గూటికి మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

హ్యాండిచ్చిన హస్తం పార్టీ.. అక్కున చేర్చుకున్న సీఎం కేసీఆర్

సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకుంటామన్న ముఖ్యమంత్రి

బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతాం

పీజేఆర్ వారసుడు, మాజీ ఎమ్మెల్యే విష్ణు శపథం

III


మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం కేసీఆర్

**పదేండ్ల ప్రగతి** ప్రయాణంలో హైదరాబాద్ ఐటీకి కేరాఫ్‌గా మారింది. ఐటీలో మేటీగా నిలిచే ప్రపంచ అత్యుత్తమ కంపెనీలన్నీ తమ అతి పెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లోనే ప్రారంభించాయి. 2013–14లో ఐటీ ఎగుమతులు రూ. 57,255 కోట్లు ఉంటే 2022–23లో రూ. 2,41,275 కోట్లకు పెరిగింది. 9,05,715 మందికి ఉద్యోగ అవకాశాలతో పాటు ఐటీ ఎగుమతులు 4 రెట్లు పెరిగాయి. మొత్తంగా ప్రభుత్వం ఐటీ రంగంపై చూపిన ప్రత్యేక చొరవతో హైదరాబాద్ ఐటీలో సాటిలేని నగరంగా మారిపోయింది.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)**




# ఐటీకి చిరునామా హైదరాబాద్

సెంటర్ స్ప్రెడ్‌లో..

**తొమ్మిదిన్నరేండ్లలో అదనంగా 6 లక్షలకుపైగా ఐటీ ఉద్యోగాలు.. ప్రభుత్వ చొరవతో స్టార్టప్‌లకు పుట్టినిల్లుగా టీ హబ్**

భౌతిక ఆవిష్కరణలకు కేంద్రంగా టీ వర్క్స్

దేశ ఐటీ ఎగుమతుల్లో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి

2013-14లో ఐటీ ఎగుమతులు రూ.57,258 కోట్లు

2022-2023లో రూ.2,41,275 కోట్లు




ఓటరు కార్డు లేకున్నా..

## ఓటేయొచ్చు

**12 గుర్తింపు కార్డులలో ఒక్కటున్నా చాలు**

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

హైదరాబాద్ ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్

II

**భారత ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డులు ఇవే**

ఆధార్ కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఫొటోతో కూడిన పాస్‌బుక్, లేబర్ శాఖ ఇచ్చే హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పీఆర్, ఆర్‌జీఐ స్మార్ట్ కార్డు, పాస్‌పోర్టు, ఫొటోగ్రాఫ్‌తో కూడిన పింఛన్ డాక్యుమెంట్, ఫొటోతో కూడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సర్వీస్ ఐడీ కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఐడీ కార్డు, సోషల్ జస్టిస్, ఎంపవర్ మెంట్ జారీ చేసి యూనిక్ డిజబులిటీ ఐడీ కార్డు.

# ₹25లకే కిలో ఉల్లి



నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 25 రూపాయలకు కిలో ఉల్లి పాయలను విక్రయిస్తున్న ప్రతినిధులు

అబిడ్స్, అక్టోబర్ 31: ఉల్లిపాయల ధరలు భారీగా పెరిగిపోవడంతో ధరలను అదుపు చేసేందుకు నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 25 రూపాయలకు కిలో ఉల్లి పాయల విక్రయాన్ని ప్రారంభించారు. నగరంలోని పలు ప్రాంతాలలో ఈ సబ్సిడీ ధరలకు ఉల్లిపాయల విక్రయాలను చేపట్టారు. ధరలు అదుపులోకి వచ్చేంత వరకు విక్రయాలను కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.



## సమరానికి సై

మహేశ్వరంలో జరిగిన గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో తనకు బహూకరించిన కత్తిని చూపుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి